విశాలాంధ్ర విజయనగరం
పేజి నెం. 8
శనివారం 6, సెప్టెంబర్ 2025

సమాచార శాఖ ఏడి గా గోవిందరాజులు బాధ్యతలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా నియమితులైన పి.గోవింద రాజులు శుక్రవారం బాధ్యతలను స్వీకరిం చారు. ఆయన శ్రీకాకుళం జిల్లా డీపీఆర్వోగా పని చేస్తూ పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. గోవిందరాజులు ఇంతకుముందు జిల్లాలో ఏపీఆర్వోగా, డివిజనల్ పీఆర్వోగా, ఇంచార్జి డిపిఆర్వోగా కూడా పని చేశారు. ఏడి గా బాధ్యతలను స్వీకరించిన గోవిందరాజులను సమాచారశాఖ అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళేటట్లుగా ప్రచారం చేయాలని కోరారు. సిబ్బంది అంతా పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో పాత్రికేయుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

చెట్లను నరకడం.. సహించరాని నేరం

– చెట్లను నరికితే ఒక్కో దానికి లక్ష జరిమానా విధించాలని సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘించిన ట్రాన్స్‌కో అధికారులు
– కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఇపిడిసిఎల్) ఆపరేషన్స్ అండ్ మెయింటెనాన్స్ సర్కిల్ ప్రాంగణంలో దశాబ్దాల కాలంగా ఎదిగిన వృక్షాలను అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా విద్యుత్ శాఖ అధికారులు నరికివేయించడంపై కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు పర్యావరణ కార్యకర్త బొబ్బిలి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వేప, పనస, సపోటా, బాదం, మామిడి తదితర అనేక చెట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించారని, ఎందుకు నరికారని విచారిస్తే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (డి.ఇ.ఇ.) తొలగించమని ఆదేశిస్తే తాము తొలగించామని ఆగస్టు 20న సెలవులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీరు ఫోన్ ద్వారా వివరణ ఇచ్చినట్లు తెలిపారు.చెట్లు తొలగించేందుకు సంబంధిత శాఖ అధికారుల నుండి అనుమతులు తీసుకున్నారా, వాల్టా చట్టం విద్యుత్ శాఖకు వర్తించదా అని అడిగితే తమ శాఖలో చెట్లు నరకడం సాధారణమేనని ఏఇ సమాధానం చెప్పినట్లు తెలిపారు. తమ వద్ద చెట్లు తొలగించడంపై మార్గనిర్దేశా లేమైనా విద్యుత్ శాఖలో ఉంటే తన ఫోన్ నెంబరుకు పంపించమని నేను అడిగితే ఏఇ పంపిస్తానని చెప్పి రెండు వారాలు గడిచిన నేటికీ పంపించలేదని అన్నారు.ఒకవేళ కంట్రోల్ రూం వద్ద మొక్కలు,చెట్లు ఉండకూడదనే సూచనలు ఉంటే ఇంతకాలం చెట్లు ఎందుకు పెంచినట్లు? ఇంకా అసిస్టెంట్ ఇంజనీరు కార్యాలయం డి-3 వద్ద నేరేడు,గంగరావి తదితర చెట్లను ఎందుకు ఉంచారని ప్రశ్నించినట్లు చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న పెద్ద చెట్లను తొలగించినప్పుడు కొత్తగా నిర్మించిన విద్యుత్తు భవనం గోడ పక్కన మొక్కలను ఎందుకు వేశారని ప్రశ్నించారు. అనుమతులు అవసరం లేదంటూనే కలెక్టరుకి లేఖ ద్వారా తెలియజేసినట్లు ఎఇ చెప్పడం గందరగోళానికి గురి చేస్తుందని, అందువల్ల నిజాలు నిర్ధారించవలసినదిగా ఫిర్యాదులో రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. తొలగించిన చెట్ల కలపను ఏం చేస్తారు, ఆ సొమ్ము ఎవరికి ముట్టబోతున్నదీ కూడా విచారించ వలసినదిగా కోరారు. ఏ.పీ.వాల్టా చట్టం-2002, సెక్షన్ 3 ప్రకారం వాల్టా చట్టం పరిధిలోకి అన్ని శాఖలూ వస్తాయని, ఏదీ మినహాయింపుకాదని రామకృష్ణ పేర్కొన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించే వారిపై దయ చూపించరాదని ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిందని, అంతేకాకుండా అక్రమంగా చెట్లు నరికితే ఒక్కో దానికి లక్ష రూపాయలు జరిమానా విధించాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసినట్లు రామకృష్ణ ఈ సందర్భంగా గుర్తు చేశారు.చెట్లు నరికివేతపై పలు మండలాల తహశీల్దార్లకు ఫిర్యాదులు అందుతున్నా స్పందన కొరవడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విచారణాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సమాజ రూపురేఖల్ని మార్చే శక్తి ఉపాధ్యాయునిదే : కలెక్టర్

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయ పాత్ర కీలకమని, ఉపాధ్యాయ పని వృత్తి కాదని, సమాజం రూపు రేఖలు మార్చేశక్తి యని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. అటువంటి ఉపాధ్యాయుల్ని సత్కరించు కోవడం మా బాధ్యతయని కలెక్టర్ తెలిపారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలో పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దే ఉపాధ్యాయులు సమాజం లో గౌరవ ప్రదమైన వారని, వారిని సన్మానించుకోవడం మనందరి బాధ్యత యని పేర్కొన్నారు. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు మాట్లాడుతూ ప్రపంచంలో గొప్పవారినందరిని తీర్చి దిద్దింది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలిపారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యా శాఖా మంత్రి గా అనేక సంస్కరణలను తీసుకు వచ్చారని, గతం లో లేని విధంగా విద్యా రంగంలో మార్పులు వచ్చాయని, పేదలు కూడా గొప్పగా చదువు కునే రోజులు వచ్చాయని తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం.ఎల్.సి గాదె శ్రీనివాసులునాయుడు, ఎం.ఎల్.సి డా. సురేష్‌బాబు, డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర వహిస్తున్నారని అన్నారు. డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులైన 76మందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష పి.ఓ డా. రామారావు, డిప్యూటీ డి.ఈ.ఓ లు, ఎం.ఈ.ఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో సర్వేపల్లి జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జనసేన నేత గురాన అయ్యలు కార్యాల యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని శుక్రవారం నిర్వహిం చారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ అలవర్చి జీవితాన్ని నడిపించే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకువచ్చారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ రాష్ట్రపతిగా ఎదిగి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అటువంటి మహనీయుని జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఉపాధ్యాయులకు గర్వకారణమన్నారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో త్యాడ రామకృష్ణ, కొర్నాన రామకృష్ణ, పిడుగు సతీష్, ఎంటి రాజేష్, మేడేపల్లి పవన్, సోమదుల సాయి, రౌతు కుమార్,సుంకరి వంశీ, జగదీశ్, వెంకటేష్, సురేష్, ఆనంద్, హిమంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి: గజపతినగరం మరియు గరుడబిల్లి రైల్వే స్టేషన్స్ మధ్యలో 451/16-18 ఎలక్ట్రికల్ పోల్స్ వద్ద బొండపల్లి గ్రామ సమీపంలో సుమారు 30 సంవత్సరముల వయసు కలిగిన పేరు ఊరు అడ్రస్ తెలియని మగ వ్యక్తి గుర్తుతెలియని రైలు ఢీకొని లేదా రైలు నుండి జారిపడటం వల్ల గాని తగిలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి శరీరంపై దుస్తులు పసుపు రంగు టీ షర్టు, నలుపు ట్రాక్ ప్యాంటు ధరించి ఉన్నారు. కుడి చేతికి నల్లని త్రాడు, ఎడమ చేతికి స్టీలు ఉంగరము, పచ్చబొట్టు కలదు వివరాలు తెలిసినవారు వెంటనే విజయనగరం ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై వి బాలాజీ రావు 94906 17089 వారికి గాని, హెచ్ సి. ఈశ్వరరావు సెల్ ఫోన్ 830990038, 9491813163 సమాచారం అందించాలని కోరారు.

పైడిపు నాయుడు కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర-జామి: మండలంలోని శాసనాపల్లి యంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వర్రి పైడిపునాయుడు ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చింది. శుక్రవారం గురుపూ జోత్సవం సందర్భంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కార్యక్రమం లో విజయనగరం లో జిల్లా కలెక్టర్ బి.అర్.అంబేద్కర్ చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఏ కె.కళావెంకటరావు, ఎమ్మెల్సీ లు శ్రీనివాసుల నాయుడు, సూర్యనారాయణ రాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంపకృష్ణ, డిఇఓ మాణిక్యం నాయుడు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి బొత్స దృష్టికి యూరియాకై రైతుల ఇబ్బందులు



విశాలాంధ్ర-గరివిడి : శుక్రవారం గరివిడి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణతో ముఖ్య నాయకులతో సమావేశమై రైతులు యూరియా కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.270కి బదులు ప్రైవేట్ దుకాణాల్లో రూ.550కి అమ్ముతున్నారని, యూరియాతో పాటు డిఏపీ కొనాలని బలవంతం చేస్తున్నారని విన్నవించారు. అధికారంలో ఉన్నవారు తమ అనుచరులకు మాత్రమే యూరియా సరఫరా చేస్తున్నారని, సమయానికి ఎరువు అందక రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అలాగే పింఛన్లు పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని బొత్సకు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలన పరిస్థితి సీఎం చంద్రబాబు మాటలతోనే స్పష్టమవుతోందని బొత్స వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ పై విమర్శలు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలో యూరియా పంపిణీ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులే కాకుండా ప్రతిపక్ష పార్టీ నేతలు కూడా యూరియా సరఫరా పై విమర్శలు గుప్పించారు. శుక్రవారం గలవాడ గ్రామ రైతు సంక్షేమ కేంద్రం వద్ద వ్యవసాయ అధికారులు యూరియా పంపిణీ చేశారు. గని వాడ, నిడిగట్టు, గేదెల వాని పాలెం, మల్లీవీడు గ్రామాల రైతులు యూరియా కోసం పోటెత్తారు. దీంతో చేసేదేమీ లేక వ్యవసాయ అధికారులు చేతులెత్తేశారు. అసలైన రైతులకు యూరియా దక్కలేదని కండిషన్ పై యూరియా పంపిణీ చేయడం ఏంటని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా పై వైసీపీకి చెందిన ఎంపీపీ గేదెల శ్రీనివాస్ రావు తీవ్ర విమర్శలు చేశారు. సమయానికి యూరియా సరఫరా చేయలేని స్థితిలో కోటమీ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఏ ఒక్క రైతుకు సరిపడా ఎవరుగా ఇవ్వలేక పోయిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంత కావాలో అంత ఇచ్చామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

7న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల రాత పరీక్ష

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డీఆర్వో ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లుచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస మూర్తి ఆదేశించారు. ఈ పరీక్షకు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ, మన జిల్లాలో ఆరోజు ఉదయం జరిగే బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల రాత పరీక్షకు 6308 మంది, మధ్యాహ్నం జరిగే సెక్షన్ ఆఫీసర్ల పరీక్ష కు 910మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీనికోసం విజయనగరంలోనే మొత్తం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులను గంట ముందే కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. వారు హాల్ టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకురావాలనీ చెప్పారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వాచీలు, పరికరాలను ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించాలని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయాన్ని కల్పిం చాలని చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఛీఫ్ సూపరిం టిండెంట్లదే కీలక బాధ్యత అని డిఆర్ఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబూరావు, సెక్షన్ ఆఫీసర్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కరరావు, ఆయా ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, లైజనింగ్ అధికారులు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం

విశాలాంధ్ర-వేపాడ: తమ ఉపాధ్యా య వృత్తిలో విదుల నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకుగాను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉత్తమ ఉపాధ్యా యులకు జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు చేతుల మీదగా అవార్డులను ప్రదానం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో వేపాడ మండలానికి చెందిన మారిక పాఠశాల ఉపాధ్యాయుడు తాడి రాంబాబు, బక్కు నాయుడుపేట కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయిని రోహిణి,బొద్దాం పాఠశాల ఉపాధ్యాయిని అరుణకళ, కొండ గంగుపూడి గిరిజన ఆశ్రమ బాలుర వసతిగృహం పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినందుకు వారికి జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాస్ నాయుడు చేతులమీదుగా దుస్సాలువా కప్పి అవార్డులను ప్రధానం చేశారు.

సేవలే గుర్తింపుని తెస్తాయి : తమ ఉపాధ్యాయ వృత్తిలో తాము చేసిన సేవలే గుర్తింపుని తెచ్చాయని,మా సేవలను ఉన్నతాధికారులు గుర్తించి ఈ అవార్డులను ప్రధానం చేయడం, అలాగే జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు,జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యాల నాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణల చేతుల మీదగా ఈ అవార్డులను అందుకోవడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు తాడి రాంబాబు, రోహిణి, అరుణ కళ, శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లతో వినాయకుడి అలంకరణ

విశాలాంధ్ర-భోగాపురం: మండలం పోలిపల్లి గ్రామంలో గణేశ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయు డు వీధిలో ప్రతిష్టించిన గణేశ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. రూ.1,50,000 విలువైన కరెన్సీ నోట్లతో గణపయ్యను శోభాయమానంగా తీర్చిదిద్దడం విశేషం. ఈ వినూత్న అలంకరణను చూడటానికి గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించగా భక్తుల హర్షం వెల్లివిరిసింది. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తి భావనతో పాటు కొత్త ఆలోచనలకు ప్రతీకగా ఈ అలంకరణను చేపట్టాం. గ్రామస్తుల సహకారంతో విజయవంతంగా నిర్వహించగలిగాం అని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మాజీ విలేకరి మృతి

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్నానికి చెందిన నాదెళ్ల శ్రీనివాసరావు అనే మాజీ టీవీ9 రిపోర్టర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విజయనగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం విశాఖపట్నం తరలించగా కేజీహెచ్ లో శుక్రవారం నాడు ఉదయం ఆయన మృతి చెందారు. ఇటీవల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్నగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులు ఢీకొనడంతో తలకు బలమైన గాయం అయింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాసరావుని చీపురుపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం విజయనగరం తరలించగా అక్కడినుండి విశాఖపట్నం కెజిహెచ్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసరావు శుక్రవారం నాడు మృతి చెందారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులంతా ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. చీపురుపల్లి పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నారు.

చంద్రబాబును కలిసిన బంగార్రాజు

విశాలాంధ్ర-భోగాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయం లో ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ నెల్లిమర్ల టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా సరఫరా పై నివేదికను చంద్రబాబు అందించారు. అలాగే నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి వివరించారు.

నేత్రదానం మహా దానం

విశాలాంధ్ర-రాజాం : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మగటపల్లి కళ్యాణి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో 40వ జాతీయ నేత్రదాన పక్ష ఉత్సవాలు రాజాం పట్టణంలోని దేవి శ్రీదేవి కళ్యాణ మండపం నందు వికాస తరంగిణి యోగ సాధకులు కు అవగాహన కార్యక్రమం చేపట్టడమైనది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు , పెంకి చైతన్యకుమార్, మాట్లాడుతూ నేత్రదానం ద్వారా ఇద్దరికి చూపునివ్వగలమని గ్రామస్థాయిలో చైతన్యం కలిగి తద్వారా నేత్రదానం చేయగలిగితే ఒక దాత ద్వారా ఇద్దరుకు చూపునివ్వగలము. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతాయి అని తెలియజేశారు. ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ విశాఖపట్నం వారి ద్వారా సేకరించిన కార్నియాలను కార్నియా లోపం ఉండి అంధత్వం కలిగిన వారికి చూపు కలిగించడానికి అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి యోగసాధకులు 20 మంది నేత్రదానం చేయుటకు అంగీకార పత్రాలను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నేత్రదానంపై నినాదాలు కూడా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజాం శాఖ వికాస తరంగిణి యువ వికాస్ అధ్యక్షులు గదే అప్పలనాయుడు. వికాస తరంగిణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అరకొర యూరియాతో అన్నదాతలకు కష్టాలు

ఒక బస్తా యూరియాకై గంటలు తరబడి క్యూలైన్

పోలీస్ బందోబస్తుతో యూరియా బస్తాలు పంపిణీ

విశాలాంధ్ర-మెంటాడ: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తున్నదే తప్ప ఆచరణలో చూపించడం లేదని వాస్తవానికి యూరియా కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఒక యూరియా బస్తా కోసం గంటల తరబడి క్యూ లో నిలబడవలసి వస్తుందని రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వాపోతున్నారు. యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా అధికారులు ఒకపక్క చెప్తుంటే మండల అధికారులు మాత్రం రైతులకు ఒక బస్తా యూరియా ఇవ్వడానికే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని ఇది కేవలం మండల వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరి సాగు కీలక దశలో ఉండగా సకాలంలో ఎరువులు అందకపోతే పంటలు దెబ్బతింటాయని రైతులు భయాందోళన చెందుతున్నారు. రైతులు అరకొర యూరియా పొందడానికే ఇంత అష్ట కష్టాలు పడుతుంటే ఇక ప్రభుత్వానికి రైతులపై బాధ్యత ఎక్కడ ఉందని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రైతులకు ఇబ్బంది లేకుండా తగినంత యూరియా పంపిణీ చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

విభిన్న రంగాల్లో ఉన్న వారికి వనిత శక్తి సత్కారం

విశాలాంధ్ర-రాజాం: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యం లోని రాజాంలోని శ్రీ వాసవి వనిత శక్తి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం , ఈ నెల 6 వ తేదీ శనివారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు ఏర్పాచు చేయడం జరిగిందని క్లబ్ అధ్యక్షురాలు పొట్టా శ్రీదేవి తెలిపారు. రాజాంలో వాసవి క్లబ్ ను పునర్వ్యవస్థీకరణ గావించడంలో ముఖ్యపాత్ర పోషించిన వాకచర్ల రాజా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉద్దవోలు హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ఈ నెల 6 వ తేదీ జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కెవిఎస్ కెజె శర్మ సత్కరించడం జరిగింది. రాజాం పట్టణ, పరిసర గ్రామాల్లో శ్రీ వాసవి వనిత శక్తి క్లబ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. బధిరుల స్కూల్ పిల్లలకు పలు సందర్భాల్లో భోజన సదుపాయాలు కల్పించడం, పుస్తకాలు, పెన్నులు స్కూల్ కు ఫ్యాన్ బహూకరణ గావించడం జరిగిందన్నారు.

రేగిడి ఎస్ఐగా బాలకృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలం ఎస్ఐగా వి.బాలకృష్ణ శుక్రవారం బాధ్యతలుచేపట్టారు. ఈయన మైరన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ లీలావతి విజయనగరం ఎస్పీ కార్యాలయాని వెళ్లారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. గ్రామాల్లో శాంతి భద్రతలు లోపించకుండా చర్యలు తీసుకున్నామన్నారు.గంజాయి, నాటు సారా, ఇతర మత్తు పదార్థాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. రాత్రి పూట గస్తీ ఏర్పాటు చేశామన్నారు.

రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

విశాలాంధ్ర-వంగర : రాష్ట్రం లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని మాజీ మంత్రి,రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీమోహన్ అన్నారు. శుక్రవారం వంగరలో ఆయనకు ఘనసన్మానం, పిఏ సి ఎస్ అధ్యక్షునిప్రమాణ స్వీకారం,వంగరప్రధాన వీధిలో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా మండల కేంద్రం వద్ద జరిగిన సమావేశం లో ఆయన మాట్లా దారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన మా ముఖ్యమంత్రి ప్రజలకు అవసర మైన పథకాలు అమలురించారు. ముఖ్యం గా మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్ ప్రయాణం మొదలు పెట్టటంతో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని కోండ్రు వెల్లడించారు.మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో జీరో ఫేర్‌తో ప్రయాణించవచ్చునన్నారు.సూపర్ సిక్స్ హామీల అమలులో ఇప్పటికే బౌండరీ కొట్టేశారు సీఎం చంద్రబాబుగా వర్ణించారు. ఇంకొక్క పథకం అమలు చేస్తే సూపర్ సిక్సర్ కొట్టినట్లే! ఏపీలో పథకాల పండుగ కొనసాగుతోందన్నారు. బస్సుల జాబితాలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. ఆయా బస్సుల్లో ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని స్పష్టం చేసింది. జీరో టిక్కెటింగ్ విధానంతో ఫ్రీ జర్నీకి అనుమతిమహిళకు నెలకురూ. 2వేల ప్రభుత్వం భరిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అన్నారు. సీఎం చంద్రబాబు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు సూపర్‌సిక్స్ హామీల్లో ఇది కూడా భాగమేనన్నారు.అదేవిధంగా తల్లికి వందనం పథకం వల్ల పేద పిల్లలు చదువును మధ్యలోనే ఆపకుండా కొనసాగించేందుకు తల్లికి వందనం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందన్నారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15,000 ఆర్థిక సహాయంఅందించామన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా ఇదిఈ పథకం వర్తింపజేసి కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు ఈ సాయం అందించిన ఘనత మా ప్రభుత్వ, మా సిఎం బాబుదన్నారు. ఇందులో విద్యార్థికి రూ.13,000 వేశామని, తతిమా రూ.2 వేలు పాఠశాల లేదా కాలేజీ నిర్వహణకుకేటాయించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజాం నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు ఖర్చు చేస్తున్నట్లు కోండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. తోటపల్లి,మద్దువలస కాల్వల అభివృద్ధి చేసి ఆయకట్టు పొలాలకు సాగు నీరు అందించేటట్లు చేశామన్నారు.అంతే కాకుండా రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. రాజాం నియోజకవర్గం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన వివరించారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ మంజూ రైందన్నారు. రాజాంలో డిగ్రీ కాలేజీ తదితరంలు తాను చేయించా లన్నారు. ఇంకను కాలేజీలు తేనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంనకు ముందుగా వంగరలో ప్రధాన వీధిలో సిసిరోడ్డు ను ప్రారంబించారు. అదేవిధంగా పిఎసిఎస్ అధ్యక్షునిగా బెజ్జి పురపు రవి,డైరెక్టర్ లతోప్రమాణంచేయించారు. అనంతరం కోండ్రు మురళీమోహన్ కు ఘనంగా దుశ్శా లు పులతో న్మానాలతో ముంచెత్తారు.ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన మాజీ జెడ్పిటీసీ, మాజీ ఎంపీపీ బొత్స వాసుదేవరావు నాయుడు తదితరులు మాట్లా దారు.అనంతరం రాజుల గుమ్మడ గ్రామం లో మహిళా సంఘానికి కోండ్రు డ్రోన్ ను అందజేశారు. కార్యక్రమంలో ఎం ఎల్ఏకోండ్రుమురళీ మోహన్ తో రాజాం ఏఎంసి ఛైర్మెన్ ప్రతినిధి గురవాన నారాయణరావు, మాజీ ఏఎంసి ఛైర్మెన్,మాజీ ఎంపీ పి పైలవెంకటరమణ,విజయనగరం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజాం టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్అధ్యక్షులుమజ్జి గణపతి, రాజాం ఏ ఎం సీ వైస్ చైర్మన్ లచుభుక్త ధన లక్ష్మీ, నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్ష ప్రతినిధి లచ్చుభుక్తకృష్ణమూర్తి, ఎంపిడిఓ, ఎంపిడిఓ రఘు నాదాచారి, మండల వ్యవసాయ టీడీపీ ప్రధాన నాయకులుమండల, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

కొప్పర్లలో అన్నసమారాధన

విశాలాంధ్ర - పూసపాటిరేగ: పూసపాటిరేగ మండలం కొప్పర్ల గ్రామం మధుర మత్స్యవానిపాలెంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ నాయకులు బావిశెట్టి నారాయణరావు ఆధ్వర్యంలో సుమారు 800 మంది భక్తులకు అన్నప్రసాదం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బావిశెట్టి నారాయణరావుతో పాటు పైడి రవి, బొల్లు రమేష్, రాజారావు, నాగబాబు తదితర పెద్దలు పాల్గొని స్వయంగా భక్తులకు ఆహార పదార్థాలు వడ్డించారు. వినాయక మండపంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తులందరికి ఆనందాన్ని కలిగించింది. పాల్గొన్న భక్తులు నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరంటౌన్: మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయులు డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్‌లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా విశ్రాంత ఉపాధ్యాయులు రొంగలి రామునాయుడు మాస్టర్, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్, సేవా సంఘం అధ్యక్షులు- త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో సంఘ గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, కిడ్స్ స్కూల్ టీచర్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్- శ్రావణి, శిరీష, సంఘ సభ్యులు కీర్తన, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు పూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి, వారి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించి, ఆయనకు ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, గురుశిష్యుల మధ్య ఉన్న సంబంధాన్ని చక్కని కథ రూపంలో ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ చిరు సత్కారాలతో గౌరవించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఇంగ్లీష్ పాఠశాల సహాయకులు ఎ.సత్య శ్రీనివాసుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామునాయుడు, బంగార్రాజు, బాలమురళీకృష్ణ, మానప్రగడ సాహితీ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం లీడర్ వెంపడాపు వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మన ఉపాధ్యాయ వ్యవస్థ గురించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గూర్చి వివరించారు. విద్యార్థులను తీర్చిదిద్ది నడిపిస్తున్నటువంటి ఉపాధ్యాయుల గురించి నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సంక్షేమానికి పరితపించి..విద్యాదానం చేసే గురువర్యులకు ఎన్నటికీ మరువకండి అని విద్యార్థులకు వెంపడాపు వెంకటేష్ మాటల్లో వర్ణించి చెప్పడం జరిగింది.

విజయనగరం రూరల్: విద్యావేత్తగా, సామాజిక మార్పుకోసం కృషి చేసిన గొప్ప మనిషిగా భారతదేశ చరిత్రలోనే ఒక అధ్యాయం ఏర్పాటు చేసుకున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం నేటి తరం యువతకి ఒక ప్రేరణగా ఉండాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బెస్ట్ జూనియర్ కాలేజీ,సుజాతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక దండుమారమ్మ కళ్యాణమండపంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ బి.ఏ.రావు అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ భారత దేశానికి సర్వేపల్లి చేసిన త్యాగాలను విద్యార్థులు చదివి తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వరరావు, మరో అతిధి మంగవేణి పాల్గొన్నారు.

బొబ్బిలి: ఉపాధ్యాయులకు స్ఫూర్తి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ అని మునిసిపల్ చైర్మన్ శరత్ బాబు అన్నారు. శుక్రవారం ఇందిరమ్మకాలనిలో జవహర్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కాలనీ పెద్దలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పాల్గొని సర్వేపల్లి చిత్రపటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ విద్య విషయాలు పట్ల , విద్యావిధానం పట్ల అనేకమైన నిర్ణయాలు చేసిన సర్వేపల్లి కృషిని ఆయన కొనియాడారు. అనంతరం ఇటీవల పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, జాషువా , స్వాతిలను సన్మానించారు. ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు ఆర్.జగదీష్, జె.చంద్ర శేఖర్, టి.రాం మోహన్, గంగ రాజు, రాంబాబు, పి.గౌరీ శంకర్, ఆర్.గోపి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం ఫోర్ట్: ఉపాధ్యాయుల దినోత్సవం, భారతరత్న, మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని 42వ డివిజన్ కామాక్షి నగర్,అయ్యన్నపేట చెరువు వద్దనున్న మున్సిపల్ నడక మైదానంలో అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త, ప్రొఫెసర్ డాక్టర్ డి.వి.జి. శంకరరావు, సంఘసేవకులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు, త్యాడ వేణుగోపాలం మాష్టారు, కొల్లి సత్యం మాష్టారును సామాజిక కార్యకర్త, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎలక్ట్ గవర్నర్ ఎ.తిరుపతిరావు, డాక్టర్ డి.వి.జి. శంకరరావు మాట్లాడుతూ భారతరత్న, మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ యావత్భారత దేశానికే గురువన్నారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ,తాడ్డి ఆదినారాయణ, పి. అప్పలరాజు,టి. రమణ,వై. నల్లమరాజు,జి. గోవింద రావు,కోట్ల ఈశ్వరరావు తదితర పెద్దలు హాజరయ్యారు.

ఘనంగా చిన్నశ్రీను జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం: మండలంలో సోమలింగాపురం శేష సాయినాథుని ఆలయం దగ్గర శుక్రవారం వైయస్సార్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు వైయస్సార్ కార్యకర్తల సమక్షంలో కేక్ ని కట్ చేసి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శిరువూరు వెంకటరమణ రాజుకు తినిపించి చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలు కేకును పంచుకొని చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, యువ నాయకులు బూర్లే నరేష్ కుమార్ కేఎస్ఆర్ కె ప్రసాద్, హరిబాబు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం: జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ వద్ద జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పార్వతీపురము, సాలూరు, రాజాం,బొబ్బిలి, చీపురుపల్లి, ఎస్ కోట, విజయనగరము, గజపతినగరం, నెల్లిమర్ల నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిబ్బంది పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు సంఘం జిల్లా, పరిషత్ యూనిట్ సంగ నాయకులు చైర్ పర్సన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.వి.సత్యనారాయణ డి ఎల్ డి వో లు, జిల్లా సంగ అధ్యక్ష కార్యదర్శులు సి. హెచ్ మురళి,రవి కుమార్ మాజీ పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు,సాలూరు మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు పీడిక రాజన్న దొర ,రాజాం నియోజక ఇంచార్జీ తలే రాజేష్,ఎం ఎల్ సి సురేష్ బాబు, విజయనగరం మేయరు వెంపాటపు విజయలక్ష్మి , ఎంపీపీ లు జడ్పీటీసీ లు, మున్సిపల్ చైర్ పర్సన్ లు సర్పంచు లు ఎంపీటీసీ లు పెద్ద ఎత్తున ఉమ్మడి విజయనగరము జిల్లా శ్రీకాకుళం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

తెర్లాం: మండల పరిషత్తు అధ్యక్ష కార్యాలయంలో వైయస్సార్ పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు కుసుమూరు సర్పంచ్ తెంటు సత్యం నాయుడు అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఎన్.బాబ్జిరావు, వైస్ ఎంపీపీ సిహెచ్ సత్యనారాయణ, అప్పలరాజు, ఎంపీటీసీ జావానగిరి, సర్పంచులు ఎస్.రాంబాబు, విజయ్ బాబు, సత్యనారాయణ, తవిటి నాయుడు, మాజీ సర్పంచ్‌లు వావిలపల్లి ఆదినారాయణ, అల్లు.లక్ష్మణ్ రావు, చప్ప ఈశ్వరరావు, రాము, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చీపురుపల్లి: విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను శుక్రవారంనాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చీపురుపల్లి లో వెలసిన శ్రీ కనకమలక్ష్మి ఆలయంలో మధ్య శ్రీనివాసరావు పేరుతో ముందుగా పూజలు జరిపించి అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంతో పాటు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులకు రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల వరహాల నాయుడు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ. సీనియర్ నాయకులు యస్.వి. రమణారాజు, ధన్నాన జనార్దన, ,పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథరావు,మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, చందక గురునాయుడు, బాణాన శ్రీను, బాణాన రమణ, ఇప్పిలి గోవింద, రేవల్ల సత్తిబాబు, గెరిడి రామదాసు, యస్.వి.జి. శ్రీను, కోరుకొండ దాలయ్య, ముళ్ళ పైడిరాజు, ప్రభాత్ కుమార్, మండలాల సర్పంచ్,లు, ఎంపీటీసీ లు, వార్డు మెంబెర్స్, వివిధ హోదా లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీరాములు మాస్టారుకి ఘన సన్మానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, కోచ్ లు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం చీఫ్ కోచ్, చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయనగరం డిఎస్ఏ బ్యాడ్మింటన్ కోచ్ గుండ్రోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరాములు సార్ దగ్గర నేను మెంటాడ హైస్కూల్లో చదువుకున్నప్పటి నుంచి తెలుసు సార్ దగ్గర ఒక కార్యక్రమాన్ని ఏ విధంగా చేయాలి క్రీడాకారులను ఏ విధంగా తయారు చేయాలి అన్నది నేర్చుకున్నాను. ఈరోజు నా దగ్గర 60 మంది క్రీడాకారులు తర్ఫీదు పొందుతున్నారు ఇదంతా శ్రీరాములు సార్ మాకు నేర్పిన విద్య వల్లే వచ్చిందన్నారు. చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఏ క్రీడలైన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటేనే అవి పూర్తి సార్థకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు మహమ్మద్ ఖలీలుల్లా, విజయనగరం డీఎస్సీ కోచ్ గుండ్రోతు శ్రీనివాసులు పాల్గొన్నారు.

న్యూ జనరేషన్ మంత్ యువజనోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రోటరీ ప్రధాన క్లబ్ ఆధ్వర్యంలో న్యూ జనరేషన్ మంత్ యువజనోత్సవాలు శుక్రవారం ఇక్కడి కొత్త అగ్రహారంలోని రోటరీ సామాజిక భవనంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పాఠశాల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు అన్నమాచార్య కీర్తనల పోటీ నిర్వహించారు. ఈ పోటీకి విజయనగరం పట్టణంలోని విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై వీనుల విందుగా అన్నమాచార్య కీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రోటరీ క్లబ్ కార్యదర్శి డాక్టర్ బి రాధిక రాణి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు నెలరోజుల పాటు జరుగుతాయని, విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు, క్రీడా స్ఫూర్తిని కలిగించేందుకు సంగీతం, సాహిత్యం, నృత్యం, గానం, యోగా, క్రీడలు తదితర రంగాలలో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఉత్సవాలు ముగింపు రోజున విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఉత్సవాల చైర్మన్ హేమ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు బి.వి.శ్రీనివాసరావు,ప్రతినిధులు ఎం.వి.ఎస్.భగవాన్, నీతా విజ్వానీ, భోగరాజ సూర్యలక్ష్మి, ప్రవీణ్ అంచాలియా, రాజేంద్ర కుక్రేజా, ఉశిరికల చంద్రశేఖర్, మాతృశ్రీ, నవీన్ కుమార్, పి.మంజుల తదితరులు సహకారం అందించారు.

కె.ఆర్.పేటలో అన్న సమారాధన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కృష్ణా రాయుడుపేట గ్రామంలో శ్రీ మురళీకృష్ణ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని మండపం దగ్గర భారీ అన్నసామారాధన శుక్రవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన శ్రీ మురళీకృష్ణ యూత్ సభ్యులు నిలిపినటువంటి విగ్నేశ్వరుని వద్ద వినాయక చతుర్దశి పురస్కరించుకొని ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు.ఈ అన్న సమారాధన కార్యక్రమం గ్రామస్తుల అందరి సహకారంతో నిర్వహించగా గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరు పాల్గొని విజయవంతం చేశారు.

యూరియా కోసం రైతుల ఎదురుచూపు

విశాలాంధ్ర-గరివిడి : వెదుల్లవలస గ్రామంలో యూరియా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. 260 బస్తాలు మాత్రమే వచ్చాయి. రైతులు మాత్రం 500 మంది రావడం జరిగింది. పోలీస్ బందోబస్తు సమక్షంలో ఇవ్వడం ఇంతవరకు కూడా వెదుల్లవలస చరిత్రలో ఇటువంటి సంఘటన జరగడం మొదటిసారి. పోలీస్ సమక్షంలో యూరియా ఇవ్వడం అంటే ప్రభుత్వం రైతులు పట్ల ఎంత ఘోరంగా విఫలం అయ్యిందో యూరియా పంపకంతో తెలుస్తుంది. ఇంతవరకు కూడా ఒక్క యూరియా గాని డి ఎ పి గాని ఏ ఎరువు కూడా మా గ్రామానికి రాలేదని రైతులు వాపోతున్నారు. వెదుల్లవలస లో 1500 1బి లు అవగూడెం లో 300 1బిలు ఉన్నాయి కాని మాకు వచ్చినవి మాత్రం 260 బస్తాలు డీలర్స్ దగ్గర మాత్రం పుష్కలంగా ఎరువులు ఉన్నాయని, రైతులకు ఇవ్వడానికి మాత్రం లేవని వాపోయారు. రైతుల సమస్య పరిష్కరించాలని .వెదుల్లవలస గ్రామ సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు కోరారు.

మతసామరస్యానికి ప్రతీకగా 'ఈద్ మిలాద్ ఉన్ నబీ'

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా జిల్లా కేంద్రంలోను, ఇతర ప్రాంతాల్లోను ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఆయనను స్మరించుకొంటూ ముస్లిం సోదరులు "ఈద్ మిలాద్ ఉన్ నబీ" పండగను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకొని, పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించి, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం-హిందు సోదరులు నిలిచారన్నారు. 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా డ్రోన్స్తో పర్యవేక్షించామని జిల్లా ఎస్పీ తెలిపారు. మసీదులు వద్ద ముందుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్.కోట, రాజాం, కొత్తవలస, బొబ్బిలి, విజయనగరం ప్రాంతాల్లో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీలు నిర్వహిస్తారని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అందించిన ముందస్తు సమాచారంతో ర్యాలీల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందన్నారు. విజయనగరం పట్టణం ఆభాదవీధి నుండి ప్రారంభమైన ర్యాలీ కోట జంక్షన్, సింహాచలం మేడ, బాలాజీ జంక్షన్, ఆర్టీసి కాంప్లెక్స్, రైల్వే స్టేషను రోడ్డు, కన్యకా పరమేశ్వరి టెంపుల్, గంట స్థంభం, పైడితల్లమ్మ టెంపుల్, మూడు లాంతర్లు మీదుగా తిరిగి ఆభాదవీధికి చేరిందన్నారు. ఈ ర్యాలిలో సుమారు 1500 మంది ముస్లిం సోదరులు పాల్గొనగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భారీ ర్యాలీని శాంతియుతంగా ముగిసేలాగ, వాహనాల రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. ఈ బందోబస్తులో విజయనగరం 1వ పట్టణ సిఐ ఆర్. వి. ఆర్. కే.చౌదరి, 2వ పట్టణ సిఐ టి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, పలువురు ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

గుర్లలో జిల్లా పరిషత్ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుర్ల : జననాయకుడు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గుర్ల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయాల్లో జిల్లా జడ్పీ చైర్మన్ ,జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) ఒక లెజెండ్ అని వైస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య నేతలు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చిన్నశ్రీను గ విజయనగరం జిల్లాకి అందించిన సేవలను గుర్తు చేశారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేసిన ఘనత ఉందన్నారు.పార్టీ అధినేతలకు వెన్ను దున్నుగా నిలుస్తూ ప్రజలకు అవసరమైనప్పుడు ఆపద్బాంధవుడు గుర్తింపు పొందారన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు వంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు,వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ సూర్యనారాయణ రాజు,జడ్పీటిసి సీర అప్పలనాయుడు, జమ్ము సోమ నాయుడు, తోట తిరుపతిరావు, కెంగువ మధుసూదనరావు, వరద ఈశ్వరరావు, బెల్లాన బంగారు నాయుడు, బోళ్ళ మణి తదితరులు పాల్గొన్నారు.

సిరియాల పేటలో వినాయక లడ్డు వేలం

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలో సిరియాలపేట గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా లడ్డు ప్రసాదంగా ఏర్పాటు చేశారు. వినాయక నవరాత్రులకు సమారాధన నిర్వహించారు.

శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమంలో లడ్డు వేలం పాట వేయడం జరిగింది. వినాయకుడి లడ్డుప్రసాదాన్ని వేలంపాటలో మంత్రి బంగారు నాయుడు 6500 వందల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం పాటలో గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

వినాయక లడ్డూ వేలంపాట

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలోని లాభేరు రోడ్డులో శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు సారథ్యంలో ఏర్పాటు చేసిన కొత్త గవిడ వీధి శ్రీ సిద్ధి వినాయక సేవా కమిటీ విగ్రహానికి సంబంధించి శుక్రవారం లడ్డు వేలంపాట ఘనంగా నిర్వహించారు. తాపేశ్వరం లడ్డు వేలంపాటలో చీపురుపల్లి కి చెందిన ప్రముఖులు పాల్గొని వేలం పాట పాడారు. వేలంపాట 52వేల 116 రూపాయలు కు దక్కించుకున్న చీపురుపల్లి వ్యాపారవేత్త సూరి బంగారయ్య ఉమా శంకర్ దక్కించుకున్నారు. 51 కిలోల తాపేశ్వరం రోడ్డు మేల తాళాలుతో వారి ఇంటి వద్దకు భారీ ఊరేగింపుతో కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

మమ్మల్ని రాజకీయంగా అణివేస్తున్నారు..

- మండల టీడీపీ అధ్యక్షుడు లగుదు రవికుమార్ ఆవేదన
- అలమండలో 13 పంచాయతీల టీడీపీ నేతలతో ముఖ్యసమావేశం
- గొంపకృష్ణ వర్గం నుంచి నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-జామి: అధికార తెలుగుదేశం పార్టీకి సంభందించి మండలంలో వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. నిన్నటి వరకు పెద్దగా బైటపడని ఈవిభేదాలు నేడు ప్రత్యేక కమిటీలు వేసుకునేస్థాయికి చేరాయి. దీంతో ప్రస్తుతం మండలంలో టీడీపీలోని విషయాలు చర్చానీయాంశంగా మారాయి. అందులో భాగంగా శుక్రవారం డిసిఎంఎస్ చైర్మన్ గొంపకృష్ణ ప్రధానఅనుచరుడు, మండల పార్టీ అధ్యక్షుడు లగుదు రవికుమార్ స్వగృహం అలమండలో మండలంలోని 13 పంచాయతీల టీడీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మండలంలో గొంపకృష్ణ వర్గానికి జరిగిన అన్యాయాలను ఒక్కొక్కరు ప్రస్తావించారు. మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో అధిష్టానం ఆదేశాల మేరకు తమ నాయకుడు గొంపకృష్ణ సూచన మేరకు ఎమ్మెల్యే గెలుపుకు కష్టించి పనిచేసామని అన్నారు. అనంతరం తమను పూర్తిగా రాజకీయంగా అణిచి వేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. పదవుల పంపకంలో తమ వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. అలాగే ఏ కార్యక్రమం జరిగినా తమ వర్గానికి చెందిన నేతలకు సమాచారం కూడా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

మండల కమిటీ ఏర్పాటు.. అధిష్టానం ఆమోదానికి లేఖ..

మండలంలోని ఎస్‌కోట నియోజకవర్గానికి సంభందించిన 13 పంచాయతీలలతో మండల టీడీపీ కమిటీ ఏర్పాటుకు గొంపకృష్ణ వర్గం ఇప్పటికే జాబితాను సిద్దం చేసింది. ఈజాబితాను సమావేశంలో తెలియజేసారు. మండల కమిటీ ఆమోదించాలని అధిష్టానంకు జాబితాను పంపిస్తున్నామని నేతలు తెలిపారు. ఈసమావేశంలో పాల్గొన్న 13 పంచాయితీల నేతలు తామంతా లగుదు రవికుమార్ నాయకత్వంలో పనిచేయడానికి సిద్దంగా ఉన్నామని ముక్త కంఠంతో ఆమోదం తెలిపారు. ఈసమావేశంలో జామి మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకటత్రివేణి, నాగరాజు, గొంపశ్రీరామమూర్తి, బండారు బంగారునాయుడు, శిరికి చంద్రరావు, స్వామినాయుడు, రామకృష్ణ, యర్రా శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో రచ్చ తప్పదా..?

ఇప్పటికే మండలానికి సంభందించి అటు ఎస్‌కోట, ఇటు గజపతినగరం నియోజకవర్గాల పంచాయతీలకు రెండు కమిటీలను ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతున్న తరుణంలో గొంపకృష్ణ వర్గంనుంచి మరో కమిటీ తెరపైకి రావడంతో కార్యకర్తలు, గ్రామస్థాయి నేతలు అయోమయంలో పడ్డారు. ఇది ఎక్కడకు దారి తీస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా రానున్న రోజులలో వర్గ పోరుతో తలనెప్పి తప్పదని స్పష్టంగా తెలుస్తోంది.

నారాయణ పబ్లిక్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానికగాజులరేగ పరిధిలోగల నారాయణ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా విద్యార్థులు పాఠశాల సిబ్బంది, ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి ఎస్ ప్రకాశరావు, కె. సత్యం , ఎన్. సూర్య నారాయణ,కరస్పాండెంట్ మొయిద నారాయణరావు డాక్టర్ సర్వేపల్లి-రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలకమన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడు వారికి ఆనందం కలిగిస్తాయిన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో నోబెల్ నగర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య సి బి ఎస్ ఈ పాఠశాలలో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రీజనల్ ఇంచార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులంతా సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం రీజినల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రావు, రూబీ మిశ్రా దంపతులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి, కోఆర్డినేటర్ వెంకటరమణ ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,ఏ వో లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునిరాలికి ఘన సన్మానం

విశాలాంధ్ర-మెరకముడిదాం: గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుని లకు గురుపూజ దినోత్సవం 2025 సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయరాలు మెరక ముడిదాం మండలం జి. అప్పలనారాయణ శుక్రవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో బెస్ట్ టీచర్ అవార్డు ను జిల్లా అధికారులు చేతులు మీదుగా అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ విద్యాశాఖ అధికారి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. అప్పల నారాయణ ను మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ధర్మ శ్రీ బిళ్ళలవలస వై. సుచరిత ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

రెడ్డి ఉమామహేశ్వర రావుని ఉత్తమ ఉపాధ్యాయుడినిగా సన్మానించిన అధికారులు

విశాలాంధ్ర-మెంటాడ : నా 27 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో నేను చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ఇచ్చి సన్మానించడం జీవితంలో మర్చిపోలేని సంఘటనని దీనితో నా వృత్తిపై మరింత బాధ్యత, ప్రభావం చూపుతాదని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రెడ్డి ఉమామహేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రముఖులు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు, డీఈవో మాణిక్యాలరావు, డిప్యూటీ డీఈవో కె.మోహన్ రావు, టీచర్స్ ఫెడరేషన్ యూనియన్లు, నాయకులు, అభిమానులు, బంధువులు, శ్రేయోభిలాషులు మధ్య అధికారులచే అవార్డు గ్రహీత ఉమామహేశ్వరావును ఘనంగా సన్మానించారు. దీంతో తోటి ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు తదితరులు అభినందించారు.

చంద్రశేఖర్ కు డాక్టరేట్

విశాలాంధ్ర-రాజాం : రాజాం డోలపేట మారుతినగర్ కాలనీకి చెందిన బెజ్జిపురపు చంద్రశేఖర్ ఫిజిక్స్‌లో చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ పొందారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి చంద్రశేఖర్ డాక్టరేట్ అందుకున్నారు. రాజాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న చంద్రశేఖర్ గత ఏడేళ్లుగా ఫిజికల్ సైన్స్ లో పరిశోధనలు గావించారు. ఆయన చేసిన పరిశోధనలు ఇప్పటికే పలు విదేశీ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. చంద్రశేఖర్ చేసిన పరిశోధనలకు గాను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధికారికంగా పిహెచ్.డి ప్రకటించింది. గతంలో పశ్చిమ గోదావరి, విశాఖపట్నం తో పాటు శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుడిగా పనిచేసిన చంద్రశేఖర్ ఎంతో మంది విద్యార్థులకు ఫిజిక్స్ లో మెలుకవలు నేర్పించారు. చంద్రశేఖర్ కు డాక్టరేట్ రావడంపై విజయనగరం డి.వి.ఈ.ఓ ఎస్.తవిటి నాయుడు రాజాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు పలువురు సిబ్బంది, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ, ద్వారం నరసింగరావుల జయంతి....

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం కొత్తగ్రహారంలో గల రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా నడుపబడుతున్న రోటరీ దశిగి పేరాజు మ్యూజిక్ అకాడమీ లో శుక్రవారం సాయంత్రం ద్వారం నరసింగరావు జయంతి, అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ జయంతులను ఘనంగా నిర్వహించారు. అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారియొక్క జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. 1961 సంవత్సరంలో పరమపదించిన ద్వారం నరసింగరావు జ్ఞాపకార్థం వారి శిష్యులు ఇవటూరి విజయేశ్వర రావు మ్యూజిక్ స్కూల్ ని స్థాపించారని. ఇక్కడి మొట్టమొదటి విద్యార్థి పద్మశ్రీ అవసరాల కన్యాకుమారి,ఉడుత సుశీల గార్లని చాలా మంది ఇక్కడినుండి తయారై దేశవిదేశాలలో స్థిరపడ్డారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవంగా అధ్యాపకులు శారద, మంగతాయారు, మహేశ్వర రావు, సామ్యూల్, భానుహర్షలను సత్కరించారు. వయొలిన్ విద్యార్థులు కచేరీ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, రొటేరియన్లు పాల్గొన్నారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం వం ధ్యా వ్నా ం ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వేడుకలు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.ఎస్.వకుల,ఎలక్ట్రికల్ విభాగాధిపతి,ట్రైనింగ్ & ప్లేస్మెంట్ అధికారి జేఎన్టీయూ. జీవి విజయనగరం నుండి విచ్చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ప్రస్థానం ప్రారంభించి దేశ ప్రథమ పౌరునిగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఎంతో ఆదర్శనీయమని కొని ఆడారు.మరియు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే అవకాశం ప్రపంచంలో ఒక్క ఉపాధ్యాయుడుకే దక్కుతుందని తెలియజేశారు.అలాగే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు గారు మాట్లాడుతూ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడు పాత్ర వెలకట్టలేనిదని తెలిపుతూ అధ్యాపకులు విద్యార్థులకు బోధించడమే కాకుండా వివేకం,విలువలు నేర్పి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.అలాగే విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి టీచర్ అంకితభావంతో కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా వైస్.ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో భయాలను పోగొట్టి,ఆత్మవిశ్వాసాన్ని నింపి సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో నిలబెట్టేవాడే ఉపాధ్యాయుడుని తెలియజేస్తూ ఎందరో జీవితాలను సక్రమ మార్గంలో నడిపి వారి ఉన్నతికి దోహదపడే ప్రత్యక్ష దైవం గురువే అని తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వి.ఎస్.వకులను ఘనంగా సన్మానించారు.అలాగే కాలేజీలో ఉన్న అధ్యాపకులు అందరికీ జ్ఞాపకలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ జి.అనిల్ కుమార్,వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ 2025 ఫలితాలలో ప్రభుత్వ ఐటిఐ విద్యార్థికి మొదటిస్థానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ 2025 పరీక్ష ల ఫలితాలలోప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చదివిన ఎర్ల. సాయి అనే విద్యార్థికి సీనియర్ ఎలక్ట్రీషియన్ విభాగం లో 600 కి గాను 600 మార్కులు సాధించి జాతీయ స్థాయి లో మొదటి స్థానం లో ఉత్తీర్ణుడు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసారు. సీనియర్ ఎలక్ట్రీషియన్ విభాగం లో 590 మార్కులు దాటి 6 గురు విద్యార్థులు సంపాదించారని, జూనియర్ ఎలక్ట్రీషియన్ విభాగం లో ఇద్దరు విద్యార్థులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. వి. గిరి తెలియజేసారు.త్వరలో విద్యార్థులను, తల్లిదండ్రులకు, ఇన్స్ట్రక్టర్ శ్రీధర్ మాస్టర్ కి కాన్వకేషన్ ప్రోగ్రాం ద్వారా అభినందన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాం.

590 మార్కులు దాటిన విద్యార్థుల వివరాలు

సీనియర్ ఎలక్ట్రీషియన్ ఈ సాయి 600, శ్రీ రామ్ సందీప్ 598, ఎల్ రఘు నాథ్ 597, వై ప్రణీత్ 596, డి జయ కిరణ్ 594, పి సాయి చైతన్య 590 జూనియర్ ఎలక్ట్రీషియన్ జె వి డి చక్రధర్ 593, ఎస్ వర ప్రసాద్ 591 మన విజయనగరంప్రభుత్వ ఐటిఐ కి మొట్ట మొదటి సారి ఇటువంటి అనుభవం దక్కడం చాలా గర్వంగా ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది , విద్యార్థులు తెలియజేసారు.

మే 27న ఐటిఐ, విజయనగరం నందు జరిగిన క్యాంపస్ ప్లేసెమెంట్ డ్రైవ్ లో ఈ విద్యార్థులు భగవతి ప్రొడక్ట్స్ నందు టెక్నీషియన్ ఉద్యోగాలకు సెలెక్ట్ అయి ప్రస్తుతం హైదరాబాద్ లో ఉద్యోగాలలో ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేసారు.

ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న భూషణరావు

విశాలాంధ్ర-విజయనగరం : దేశ భవిష్యత్తును మార్చే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనిని మాజీమంత్రి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజయనగరం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం ఘనం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీమంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు సమాజ నిర్మాణంలో గురువులది అత్యంత కీలకమైన బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ నేపథ్యంలో పాలకొండ ఉంగరాలమెట్టలోని ఏపీ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జీ. భూషణరావును ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుతో సత్కరించారు. విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్, మాజీమంత్రి కిమిడి కళా వెంకట్రావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి మెమెంటో, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయుల సమక్షంలో క్రాఫ్ట్ టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు.

చిన్న శీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజాం వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రాజాం : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే రాజేష్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు టంకాల అచ్చెన్నాయుడు, వంగర ఎంపీపీ ఉత్తరావిల్లి సురేష్ ముఖర్జీ,జడ్పీటీసీ బండి నరసింహులు, రాజాం టౌన్ పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాస రావు, రూరల్ పార్టీ అధ్యక్షులు లావేటి రాజగోపాల్ నాయుడు, సంతకవిటి మండల పార్టీ అధ్యక్షులు గరుగుబిల్లి స్వామి నాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, సర్పంచ్లు ట%శీ%కాల ఉమాపాపినాయుడు, బొక్కెల వెంకట అప్పలనాయుడు, సలాది సతీష్, బురాడ వెంకటరావు, రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.